కథ

# నైటీ

వీరభద్రరావ్/[illegible]

గౌతమి సుబ్బయ్యను పెళ్ళి చేసుకోడానికి అంగీకరించింది. ఆ విషయం రెండు కుటుంబాల్లోనూ వింతగా చెప్పుకున్నారు. దానికి అనేక కారణాలున్నాయి.

సుబ్బయ్య పేరు బావుండదు. సరే! మనిషీ బావుండడు. పైగా నలభై ఏళ్లు దాటిపోయాయి. చిన్నప్పట్నుంచి ఎవరితో కలిసి మెలిసి తిరిగే రకం కాదు. పెద్దచదువే చదివాడు. ఎం.ఎస్సీ., బాటనీ పాసయ్యాడు.



ఉద్యోగం చెయ్యడం ఇష్టంలేదు. ఊరికే కాలక్షేపం చేస్తాడు.

ఓ సారి అతను అమ్మమ్మ గారింటికి వెళ్ళాడు. అమ్మమ్మ అతన్ని అటకమీద ఏదో వస్తువు దింపి పెట్టమంది. దానికోసం అతను హరికెన్ లాంతరు పట్టుకుని నిచ్చెన మీదుగా అటక ఎక్కాడు.

అటకమీద అతనికి ఓ భోషాణం పెట్టె కనిపించింది. పెట్టె తెరిచాడు. అందులో అతనికి ఏవో తాటాకు గ్రంథాలు కనిపించాయి. వాటిని జాగ్రత్తగా క్రిందికి తెచ్చాడు.

ఆ తాళపత్ర గ్రంథాలు ఎవరివో, ఎవరు అక్కడ పెట్టారో అతని అమ్మమ్మకు కూడా తెలియదు. సుబ్బయ్య తన ఊరు వస్తూ వాటిని కూడా తెచ్చుకున్నాడు.

వాటిని చదివాడు.

వాటిని చదివాక అతనికి వాటి విలువ బోధపడింది. అవి మూలికా వైద్యానికి సంబంధించిన గ్రంథాలు.

అతను చదువుకున్నదీ బోటనీ కాబట్టి అందులో విషయాలు కష్టపడకుండానే గ్రహించగలిగాడు.

తన ఊళ్ళో మూలికా వైద్యం మొదలుపెట్టాడు. దీర్ఘకాలిక రోగాలకి గుణం కనిపించడం మొదలు

పెట్టింది. ఆ నోటా ఈ నోటా చుట్టుపక్కల ఊళ్లకి తెలిసి రోగులు ఎక్కువ సంఖ్యలో రావడం మొదలుపెట్టారు.

అతని పరపతి పెరిగింది.

ఆదాయమూ పెరిగింది.

ఇంట్లో వాళ్లు పెళ్లి చేసుకోమని సతాయింపు మొదలుపెట్టారు. కాని.. అతని ఆశయాలూ, ఆశలూ వేరే ఉన్నాయి.

దేశంలో ప్రజలు అల్లోపతి మందులతో, వాటివల్ల కలిగే చెడు ఫలితాలతో విసిగిపోయారు.

అందువల్ల చాలామంది మళ్ళీ హోమియోపతి... ఆయుర్వేదం, మూలికా వైద్యం లాంటి విధానాలకి మొగ్గుతున్నారు. కాబట్టి ఏదైనా దీర్ఘరోగాలకి మూలికా వైద్యంలో మంచిమందు కనిపెడితే పేరు... అంతకుమించిన డబ్బువస్తుంది.

ఇదీ అతని ఆశయం.

పట్టణాల్లో, నగరాల్లో నీటికాలుష్యం వల్ల, జీవితపు వత్తిడివల్ల, అలవాట్లవల్ల అందరూ పొట్టలో గ్యాస్ సమస్య వల్లా... ఎసిడిటీ సమస్య వల్లా, కడుపులో పుండ్ల సమస్య వల్లా బాధపడుతున్నారు. ఈ రోగాలకి మందులు కనుగొనాలని సుబ్బయ్య నిశ్చయించుకున్నాడు. అకుంఠిత దీక్షతో.. అహోరాత్రాలు కష్టపడి ఎసిడిటీ, గ్యాస్ సమస్యకి ఒకటి, అల్సర్‌కి ఒకటి వేరువేరుగా మందులు కనిపెట్టాడు. వాటిని అనేకమంది మీద ప్రయోగించాడు. బాగా పనిచేశాయి.

ఆ మందులు స్వంతంగా తయారు చెయ్యాలన్నా, మార్కెట్ చెయ్యాలన్నా బోలెడు పెట్టుబడి కావాలి. అతని దగ్గర అంత డబ్బు లేదు. అందుకని ముంబాయిలో మూలికమందులు తయారుచేసే కంపెనీకి తన మందుల ఫార్ములా అమ్మేశాడు. కంపెనీవారు రాయల్టీకింద అతనికి పదిలక్షల రూపాయలు ఇచ్చారు.

పైగా ఏ మందు తయారుచేసినా ఫార్ములా తాము కొనుక్కుంటామని తెలియజేశారు.

ప్రస్తుతం పట్టణాల్లో, నగరాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మరో సమస్య జుట్టు రాలిపోవడం.. చిన్న వయసులోనే తెల్లబడిపోవడం.

సుబ్బయ్య తన దృష్టినంతా హెయిర్ ఆయిల్ మీద కేంద్రీకరించాడు. అదికూడా సత్ఫలితాలనిచ్చింది. కంపెనీవారు అతని ఫార్ములా కొనుక్కుని మరో అయిదు లక్షలిచ్చారు.

ఏ పనీ చెయ్యడు. రూపాయి సంపాదించడూ అనుకున్న సుబ్బయ్య ఒక్కసారిగా పెద్దవాడై పోయాడు.

అతనికి మొదట్నుంచీ సంసారపు జంఝాటన మీద ఆసక్తిలేదు. పెద్దగా సంబంధాలు రాలేదు. అతనికి



పేరు, డబ్బు వచ్చి గొప్పవాడయ్యాక అనేక సంబంధాలు రావడం మొదలుపెట్టాడు. పెళ్లి చేసుకోమని ఇంట్లోవాళ్ల వత్తిడీ ఎక్కువైంది.

అతను గౌతమిని చూశాడు.

గౌతమికి ముప్పైయేళ్లు. ఆమె ఏ రకంగా చూసినా అంగదత్తె. చక్కని శరీరరంగు, అంతకు మించిన చక్కని కనుముక్కు తీరు. గుండ్రటి కళ్లు, పొడుగైన కాళ్లు, కాళ్లకి తగ్గ బొమ్మ, పర్సనాలిటీకి తగ్గ ఎత్తైన గుండెలు.

ఓ అందమైన ఆడదానిలో ప్రతిమగాడు ఏమాశిస్తాడో అన్నీ ఆమెలో ఉన్నాయి.

ఇన్నాళ్లు ఆమెకు పెళ్ళి కాకపోవడం ఆవిడ దురదృష్టమో, ఓ మగాడి దురదృష్టమో చెప్పలేం.

గౌతమి అయిదుగురు సంతానంలో పెద్దది.

ఆమె తండ్రి దూరదృష్టి లేకుండా అయిదుగురు పిల్లల్ని ఎలా కన్నాడో అతనికే తెలియదు. అసలా ప్రశ్న తండ్రిని అడుగుదామని చాలాసార్లు నోటిచివరి దాకా వచ్చి బావుండదని ఊరుకుంది గౌతమి.

ఆమె తండ్రి ముకుందరావు ఏ రకంగా చూసినా ఏభై సంవత్సరాలు వెనకాల పుట్టాల్సిన వాడు.

ఆడ పిల్లలకి చదువులక్కర్లేదని గౌతమిని పదో తరగతితో ఆపేశాడు.

అతను ఎపుడూ ఏదో అనారోగ్యంతో బాధ పడుతున్నట్టు ప్రవర్తిస్తాడు. డాక్టర్లు చూసి అనుమానం తప్ప అతనికి వేరే జబ్బేదీ లేదని చెప్పారు.

ఊహించుకున్న అనారోగ్యం కారణంగా అతను నెలలు, సంవత్సరాలు ఉద్యోగానికి వెళ్లడు. సంసారం నడవడానికి తండ్రి ఇచ్చిన

## చర్మరోగముక్తికి హెర్బల్ వస్త్రాలు!

చర్మవ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు పసుపులో ముంచిన వస్త్రాలు ధరించొచ్చు. పసుపు ఆంటీ-సెప్టిక్‌గా పని చేస్తుందని మనకు తెలుసు. అహమ్మదాబాద్‌లోని 'ఆరా హెర్బల్ కేర్ కంపెనీ' ఇట్లాంటి దుస్తులను మార్కెట్లోకి తెచ్చింది. వీటిలో కెమికల్స్ అస్సలు లేవనీ, పూర్తిగా నైసర్గికమైన ఫైబర్‌తో తయారయ్యాయనీ కంపెనీ వారంటున్నారు. ఇవి ఆంటీ-అలర్జిక్, ఆంటీ-సెప్టిక్, ఆంటీ-బాక్టీరియల్‌గా పని చేస్తాయి. ఈ బట్టలను డై చేసేందుకు కంపెనీ వారు వేపాకులు, నిమ్మఆకులు, పసుపు, కరక్కాయ, కాచు, గోరింటాకు, తులసి, దానిమ్మచెక్కలను వాడుతున్నారు.

ఎస్.

ఆస్తి కొద్ది కొద్దిగా అమ్మేస్తుంటాడు.

తాను సరిగా ఉద్యోగం చేసుకుని ఆస్తి అమ్మి తనకి, చెల్లెళ్ళిద్దరికీ పెళ్ళిళ్లు చెయ్యొచ్చు కదాని గౌతమి ఆలోచన. ఆ పేటలో ఆమె ఈడు అమ్మాయిలందరకూ పెళ్ళిళ్లు అయి పోయి ఇద్దరేసి పిల్లల్ని కూడా కన్నారు.

తండ్రి కష్టపడి తన పెళ్ళి ప్రయత్నాలు చేస్తుంటే నా ఖర్మ ఇలా కాలింది. పెళ్లి కుదరడంలేదు. అని సరిపెట్టుకునేది. అసలా తండ్రి సంబంధాలకోసం గుమ్మమే దిగడు. ఆ విషయమే మాట్లాడడు. పైగా ఎవరైనా చుట్టూలు పక్కాలు సంబంధాలు చెప్తే తనకేమీ పట్టనట్లు శూన్యంలోకి చూస్తాడు.

గౌతమికి రాను రాను మనసులోను, శరీరంలోనూ అశాంతి మొదలైంది. వయసులో ఉన్న ఏ జంటను చూసినా అశాంతి ఎక్కువౌతోంది. ముఖ్యంగా ఆమధ్య వాళ్ళింటెదురుగా మేడ మీదకి ఓ కొత్త జంట అద్దెకు దిగారు.

ఆ పిల్ల సాయంత్రమయ్యేసరికి స్నానం చేసి, తెల్లటి చీర కట్టుకుని తలనిండా పూలు తురుముకుని మొగుడికోసం మెట్లదగ్గర ఎదురుచూస్తుంది. అతను రాగానే మొహంనిండా నవ్వు పులుముకుని చెయ్యి పట్టుకుని లోపలికి



తీసికెడుతుంది. ఆ మేడమీద వాళ్ల దొకటే వాటా. టెర్రెస్ మీద వాళ్ల కదలికలు స్పష్టంగా గౌతమికి కనిపిస్తుంటాయి.

ఆ జంట కాఫీ టిఫిన్లు పూర్తిచేశాక అతను స్నానం చేసి తెల్లటి లుంగీ కట్టుకుంటాడు. ఇద్దరూ గదిలోకి వెడతారు అప్పుడే చందమామ ఆకాశంలోకి వస్తుంటాడు. ఓ అరగంట పోయాక గదిలోంచి బయటకు వచ్చి టెర్రెస్ మీద కుర్చీ తీసుకుని కూర్చుని కబుర్లు చెప్పుకుంటారు.

అక్కడే భోజనాలు ముగించి తొమ్మిదయ్యేసరికి ఇంట్లో దూరి తలుపులేసుకుంటారు. వద్దనుకుంటూనే రోజు గౌతమి వాళ్లను గమనిస్తూంటుంది. మరింత అశాంతిని పెంచుకుంటోంది.

ఈ మధ్యకాలంలో ఇంట్లో గౌతమి ప్రవర్తన, ధోరణి బాగా మారిపోయాయి. ప్రతిదానికి చిరాకు పడడం, చిన్న.చిన్న విషయాలకి తండ్రి తోనూ తల్లితోనూ పోట్లాడటం. తండ్రిని తీసిపారేసినట్లు మాట్లాడటం మొదలుపెట్టింది.

ఇంట్లో గౌతమిని భరించడం కష్టం అనే పరిస్థితికి తండ్రి వచ్చాడు. సరిగ్గా అదే సమయంలో సుబ్బయ్య సంబంధం గురించి ఎవరో చెప్పడం పెళ్ళిచూపులు జరగడం, ఇద్దరూ సరేననడం జరిగింది.

అంత అందమైనదీ, పదేళ్లు తేడా ఉన్నదీ గౌతమి సుబ్బయ్యని చేసుకోడానికి ఎందుకొప్పుకుందో అని కొందరు ఆశ్చర్యపోతే, ఇన్నాళ్లూ పెళ్లి చేసుకోనని మొండికేసిన సుబ్బయ్య తనకన్నా పదేళ్లు చిన్నదీ, మంచి అందగత్తె అయిన గౌతమిని ఎందుకు చేసుకుంటున్నాడా అని కొందరు ఆశ్చర్యపోయారు.

తండ్రి తనకెలాగూ పెళ్ళి చెయ్యలేడు అని నిర్ణయానికి వచ్చిన గౌతమి ఏదో ఒక సంబంధంలే అనుకుంది. అందగాడు కాకపోయినా వయసులో తేడా ఉన్నా 'ఓ మగాడులే' అనుకుంది. కొంత 'దేహశాంతి' దొరక్కపోతుందా అనుకుంది

సుబ్బయ్య పెళ్ళికి అంగీకరించడానికి వేరే కారణం ఉంది. అతని మందుల ఫార్ములాలు కొనుక్కుంటున్న

## చిన్నమ్మాయిలతో రొమాన్సా?

ఇటీవల విడుదలైన 'ఏక్ ఔర్ ఏక్ గ్యారా' చిత్రం చూసుంటే. అందులో సంజూబాబా. హీరోయిన్ అమృతాఅరోరాతో చాలా మామూలుగా వున్నట్టు తెలుస్తుంది. ఆమెను 'అమూ' అంటాడు సంజూ. "అమూ నాకు చిన్నపిల్లగా వున్నప్పటి నుంచీ తెలుసు. ఉన్నట్టుండి ఆమెతో రొమాన్స్ చేయమంటే ఎలా? అందుకే తెర మీద మా ఇద్దరికీ కెమిస్ట్రీ సరిగ్గా కుదరలేదు" అంటున్నాడు. "అంతే కాదు. మునుపోసారి పూజాభట్‌తో కూడా ఇట్లాంటి సమస్యే ఎదురైంది. 'నామ్' చిత్రంలో ఆమె టీనేజర్. 'సడక్'లో ఆమెతో నన్ను రొమాన్స్ చేయమన్నారు. నేను మంచి నటుణ్నే కానీ. రొమాన్స్‌లో అంత 'గుడ్' కాదు మరి!" అంటున్నాడు సంజూబాబా కాస్త సిగ్గు పడుతూ.

ఎస్.

కంపెనీవాళ్లు అతన్నో మందు తయారు చేయమని అడిగారు.

అది పురుషుల్లో కామసామర్థ్యం పెంచే మందు 'వాజీకరణము' ఇపుడు దేశంలో ఆ రకం మందులకి బాగా గిరాకీ ఉంది. ఆ మందు కనిపెట్టి ఫార్ములా ఇస్తే ఇరవైలక్షల రూపాయలిస్తామన్నారు.

ఆ రకం మందు కనిపెడితే ముందు ఎలకల మీద, పిల్లుల మీద, కుక్కలమీద ప్రయోగించినా, చివరగా ఎలా పని చేస్తుందో తెలుసుకోడానికి స్వయంగా తాను ఉపయోగించాలి, అన్నది అతని ఆలోచన. దానికోసం ఓ పెళ్ళాం కావాలి. గౌతమిని పెళ్ళి చేసుకోడానికి అతను ఒప్పుకున్నాడు.

పెళ్ళి అయింది.

మొదటి రాత్రి ఎంతో కోరికతో, కాముకతతో, దేహబాధతో ఎంతో ఆశతో గదిలోకి చేరిన గౌతమికి నిరాశే ఎదురైంది. సుబ్బయ్య పురుషుడు కాలేకపోయాడు.

మరో రెండు రాత్రిళ్లూ అంతే!

గౌతమి నిరాశపడింది. తన ఖర్మ ఇంతే అనుకుంది.

సుబ్బయ్య మకాం హైదరాబాద్‌కి మార్చాడు. ఓ మంచి ఇల్లు అన్ని వసతులతోటి స్వంతంగా ఏర్పాటు చేసుకున్నాడు.

నగరానికి ఇరవై మైళ్ల దూరంలో ఒక ఎకరం స్థలం కొని మధ్యగా ఓ భవనం కట్టి అందులో తన మందుల ప్రయోగశాల ఏర్పాటు చేసుకున్నారు. మిగిలిన స్థలంలో తన ప్రయోగాలకి కావాల్సిన మొక్కలు పెంచడం మొదలు పెట్టాడు.

వాజీకరణ కారకమైన మందుమీద ప్రయోగం మొదలుపెట్టాడు. తాళపత్ర గ్రంథంలో ఉన్న వివరాలు అతనికి బాగా ఉపయోగపడుతున్నాయి. ప్రయోగ ఫలితాలు ఆశాజనకంగా ఉంటున్నాయి.

పెళ్లయితే చేసుకున్నాడుగాని భార్యకి దాంపత్యసౌఖ్యం అందించలేకపోతున్నాననే బాధ అతనికి మనసులో ఓ మూల గుచ్చుకుంటోంది.

ఆమెముందు ఏ రకంగా చూసినా అల్పుణ్ణన్న భావమో ఏమిటో అతనికి తెలియదు. ఆమె దగ్గర కెళ్ళేసరికి ఒళ్లంతా చెమటలు పట్టేస్తాయి. ఒళ్లంతా చల్లబడిపోతుంది.

ఈ మందు కనిపెట్టడం పూర్తయితే ముందుగా తానే వాడాలి భార్యని సుఖపెట్టాలి.

అని గట్టిగా నిశ్చయించుకున్నాడు.

ఆ కారణం వల్లా కంపెనీ వాళ్లు ఫార్ములా కోసం తొందరపెడుతున్నందువల్లా రాత్రి, పగలు ఎక్కువసేపు ప్రయోగశాలలోనే గడుపుతున్నాడు.

తనకి సాయంగా ఉంటాడని ఆనంద్ అనే పాతికేళ్ల యువకుణ్ణి అసిస్టెంటుగా పెట్టుకున్నాడు.

రోజూ రెండు పూటలా ఇంటి దగ్గర్నుంచి కేరేజి తేవడం, వేళకి హోటల్ నుంచి కాఫీ, టిఫిన్లు అందించడం, ఇంటికి కావాల్సిన సరకులు, వస్తువులు కొని తేవడం, బాంక్ పని, ఎలక్ట్రిసిటీ, టెలిఫోన్ బిల్లులు కట్టడం ఒకటేమిటి అన్ని పనులు అతనే చేస్తాడు.

ఆనంద్ ఎప్పుడూ ఆనందంగా హుషారుగా ఉంటాడు. స్ఫురద్రూపి, పనులన్నీ చక చకా చేస్తుంటాడు.

అంతవరకు దాంపత్య సౌఖ్యం అంటే ఏమిటో తెలియని గౌతమికి అతనిమీద మనసు కలిగింది.

పెళ్లయి ఆరు నెలలు దాటినా దాంపత్య సౌఖ్యం ఎరుగదు. ఇక ముందు ఆ సౌఖ్యం దొరుకుతుందన్న ఆశ కూడా లేదు.

బాగా ఆలోచించి ఆమె ఓ నిర్ణయానికి వచ్చింది. పైగా తన నిర్ణయం చాలా సమంజసం అని కూడా అనుకుంది.

ఆనంద్ రోజూ ఉదయం పదకొండు గంటలకి వాళ్ల ఇంటికి వస్తాడు. పనులేవన్నా ఉంటే చేసేసి ఒంటిగంటకి సుబ్బయ్య కోసం అన్నం కారేజి తీసుకెడతాడు.

ఆ రోజు....

ఆనంద్ వచ్చే టైముకి గౌతమి ఇంటి ప్రధాన ద్వారం తలుపులు దగ్గరగా వేసి ఉంచుతుంది. ఆనంద్ వచ్చినట్టు మోటార్ సైకిల్ చప్పుడు వల్ల తెలిసింది.

అతను హుషారుగా చిన్న కూనీరాగం తీసుకుంటూ తలుపులు తెరుచుకుని లోపలికి వచ్చాడు. వచ్చినవాడు వచ్చినట్టే అలా బిగదీసుకు పోయాడు.

గౌతమి హాల్లో ఓ పక్కగా మాస్టర్ బెడ్ రూం గుమ్మంలో నుంచుని అప్పుడే స్నానం చేసి నైటీ తొడుక్కుంటోంది. ఆమె వంటిమీద నూలుపోగు కూడా లేదు. నైటీ నెత్తిమీద ఎక్కించుకుని ఆనంద్‌ని చూసి నిశ్చలంగా ఉండిపోయింది. పైగా చిర్నవ్వు నవ్వింది.

ఆనంద్ ఆమె శరీరం కేసి కన్నార్పకుండా చూస్తూ ఉండిపోయాడు.

ప్రాణం పోసుకున్న పాలరాతి విగ్రహంలా ఉందామె. ఓ అద్భుతమైన నగ్న సౌందర్యరాశిని చూడటం అతనికి అదే మొదలు. అతని గుండె వేగంగా కొట్టుకుంటోంది. ఒళ్లంతా రక్తం వేగంగా ప్రవహిస్తోంది.

ఆమె చిర్నవ్వు అతనికి గొప్ప ఆహ్వానంలా కనిపించింది. ప్రధాన ద్వారం తలుపులు గడియపెట్టి అతను ఆమెకు దగ్గరగా వెళ్ళాడు.

ఆమె నిశ్చలంగా అలాగే నిలబడి ఉంది.

అతను చొరవచేసి ఆమె తలదాకా ఎక్కించుకున్న నైటీని తీసేసి పక్కన పడేశాడు.

గౌతమికి కొంచెం సిగ్గువేసింది.

తన శరీరంలో అవయవాలు అతని కళ్లకి కనబడకుండా అతని శరీరాన్నే అడ్డుపెట్టుకుంటూ గట్టిగా కౌగలించుకుంది.

అతడామెను పడకగదిలోకి నడిపించుకుంటూ వెళ్ళాడు. ఆమెకది మొదటి పురుషస్పర్శ. అతనికది మొదటి స్త్రీ స్పర్శ.

ప్రథమ సమాగంలో ఇద్దరూ ఆనందం పంచుకున్నారు. స్వర్గపుటంచులు చూశారు. ఇహ రోజూ అవకాశం చిక్కినపుడల్లా ఆనందం పంచుకుంటూనే ఉన్నారు.

సుబ్బయ్య తన మందు కనిపెట్టే పనిలో పూర్తిగా మునిగిపోయాడు.

మూడు నెలలు గడిచాయి.

ఆనంద్, గౌతమి జీవితాంతం శాశ్వతంగా ఆనందించాలనే నిర్ణయానికి వచ్చారు.

ఇద్దరూ కలిసి ఓ పథకం వేశారు.

అప్పటికి సుబ్బయ్య తయారు చేస్తున్న వాజీకరణం ఓ కొలిక్కి వచ్చింది.

అతను ఆ మందు ఫార్ములా కాయితాల మీద రాసుకుని ఇంట్లో అల్మైరా లాకర్లో జాగ్రత్తగా దాచి ఉంచాడు.

ఓ రోజు....

మందు ఫార్ములా కాగితాలు, తన పేర బ్యాంకులో ఉన్న లక్ష రూపాయల నగదు, ఆనంద్‌ని తీసుకుని గౌతమి ఢిల్లీ వెళ్ళే రైలెక్కింది.

అక్కడికి వెళ్ళి వాజీకరణం ఫార్ములా మరోమందుల కంపెనీకి అమ్మేశారు. ఆ కంపెనీ వాళ్ల ఇరవై లక్షల రూపాయలు రాయల్టీ ఇచ్చారు.

ఆ డబ్బుతో "ఆనంద్ గౌతమి టెక్స్‌టైల్స్" అనే ఫ్యాక్టరీ ప్రారంభించాడు. ఆ ఫ్యాక్టరీలో రకరకాల డిజైన్ల "నైటీ"లు మాత్రమే తయారు చేస్తారు. ■



## ఐశ్, రాణి గొడవ?!

బాలీవుడ్ నటుడు శారూఖ్‌ఖాన్ సొంత చిత్రం 'చల్‌తే చల్‌తే'కు ముందు ఐశ్వర్యారాయ్‌ని తీసుకున్నారుట. తరువాత ఎందుకనో రాణీముఖర్జీ చేరింది. చాలామందితో ఐశ్వర్య. "రాణి నాకు ఫోన్ చేసి నా పాత్రను తను చేస్తున్నట్లుగా తెలియజేసింది. హీరోయిన్‌గా తీసుకున్న తరువాత, నాకు చెప్పనక్కర్లేదా ఏమిటి? అంతా వాళ్లిష్టమేనా? మేమిద్దరం మంచి స్నేహితురాళ్లమే. కానీ ఇలాగా ఓవర్ టేక్ చేయడం?" అంటూ గట్టిగా చెప్పినట్లు రాణికి తెలిసిందట. కానీ ఎక్కడైనా తారసపడితే మాత్రం, ఇద్దరూ ఒకరినొకరు ఎంతో మర్యాదగా పలకరించుకుని, పక్కకు తప్పుకుంటారు. మరీ గోలే మిటో?

ఎస్.

